# ప్రణయ పిపాస

కొన్నాళ్ళుగా నాకు అర్థంకాకుండా వేదిస్తున్న ప్రశ్నొకటి ఉంది దానికి ఎలా సమాదానం చెప్పుకోవాలో అర్థం కాకుండా ఉంది

ఆమెపట్ల నాలో పెరుగుతున్న మోహం నన్ను చంపేస్తోంది రాత్రీ పగలూ అనిలేకుండా ఆమె రూపమే నన్ను కవ్విస్తోంది

మోహమని ఎందుకంటున్నానంటే నేనామెను ప్రేమించడంలేదు కాబట్టి నేను ప్రాణ ప్రదంగా ప్రేమించిన వాసంతికి తప్ప నాహృదయంలో మరెవ్వరికి చోటులేదు వాసు ఇప్పుడు నా భార్య ! మాకో బాబు కూడా! వంశీకృష్ణ !

మరైతే ఈమెపై ఎందుకీ ఆరాటమన్నది అర్థంకాకుండా ఉంది వాసుకన్నా ఆమె ఎ విషయంలోనూ ఎక్కువకాదు మరెందుకీ వ్యామోహం ?

ఆమె నాకు దూరపు చుట్టమవుతుంది కళ్యాణి ఆమెపేరు ఎంతో కలుపుగోలుగా ఉంటుం చనువుగా అన్ని విషయాలు మాట్లాడుతూ ఉంటుంది మగ ఆడ తేడా లేకుండా నిర్మొహ మాటంగా నిర్ద్వంద్వంగా ఆమె తన అభిప్రాయ లను వ్యక్తం చేస్తూ ఉంటుంది అందుకని ఆమంటే ఇష్టమా ?

నో ! పదిమందిక పాఠాలు చెప్పే నేను అలాంటివాళ్ళను ఎందరో చూచి ఉంటాను మరి ఈమె ప్రత్యేకత ఏమిటి ? ఎందుకు నన్నిలా అయస్కాంతం లాగినట్లు లాగేస్తోంది ! ఏమిటీ పరిస్థితి !

ఏదో తప్పు చేస్తున్నానన్న బావం నాలో కలుగుతోంది వాసు ముందు గిల్టీగా ఎల్లవు తున్నాను ఏ పని చేయడానికి మనస్కరించడం లేదు

కళ్యాణికి కవిత్వ మంటే ప్రాణం నేను బాగా



డాక్టర్ సమ్మనూరు రమేష్ బాబు

కవితలు అల్లగలనని ఆమె నమ్మకం ఓ రోజడిగింది- నాకళ్లల్లో ఆమె బొమ్మలను చూస్తూ!

కవిత్వానికి శక్తి ఎక్కణ్నుంచి వస్తుంది? - అని

అంతరంలో నుంచి పుట్టుకొచ్చే బావమే కవిత్వానికి శక్తి కాబోలు అన్నాను

ఆ బావశక్తిలా మి అంతరంలోంచి నేను పుట్టుకొనివస్తాను ప్రణయ కవిత్వాన్ని సృష్టి స్తారా? - అంది

విస్మయంగా ఆమెవైపు చూచాను

జారిన పమిటలోంచి పాలపిట్టలు రివ్వుమంటూ దూసుకెళుతున్నాయి సౌందర్యం రాశిపోసిన సజివ శిల్పంలా బాసించింది విద్యుల్లతలా నన్ను విబ్రాంతుణ్ని చేసింది నా వివశత్వాన్ని పరవశాన్ని ఆమె గమనించింది నాకు దగ్గరగా వచ్చింది

ఎం! మాన్య మానవ బావసంస్కారంతో బారతీయ సంప్రదాయానికి వన్నె తెచ్చే ఒకే ఒక్క శృంగార పద ప్రబంధం రాస్తారా! - అంటూ సూటిగా నా కళ్లల్లోకి చూస్తూ రెప్పవాల్చడం నిలిపివేసింది.

బహుశా ఇలాంటి దేదో నన్ను ఆకర్షిస్తూ ఉండి ఉంటుంది అందుకే కళ్యాణిని చూస్తేనే నాలో ఎదో ఆనందం పెల్లుబుకుతోందని అనిపించింది అయితే అది శరిర వ్యామోహానికి ఎందుకు దారి తీస్తోంది అర్ధం కావడంలేదు

శృంగారమంటె మి కెందుకంత ఇష్టం? - ప్రశ్నించాను- తడబడుతూనే ఎచ్చిప్రశ్న- సకల చరాచర జగతికి శృంగారమే ఆదారం శృంగారమంటే ఇష్టంలేని వారెవరు? ఈ సంసారమంతా శృంగారమే కదా! శృంగారమంటె సంసార సారమే కదా!- ఆమె మాటలు విచిత్రంగా విపరితంగా తోచాయి నేను ఆమెను నఖశిఖపర్యతం చూచాను అలా చూడడం అప్పటికి చాలాసార్లు అయి ఉంటుంది అయినా తనివితిరడంలేదు!

కామదృష్టి లేక శృంగారం లేదు కామమే శృంగారంకాదు నిరంతరం సంసార వ్యాపకానికి కామశృంగార అంగారాలు తప్పనిసరి కామి కానివాడు మోక్ష కామి కానట్లే సరస శృంగార ప్రియుడు కాలేనివాడు సంసార సముద్రాన్ని దాటలేడు రాసలీల నెరిపినవాడే తత్వబోద చేసాడు విశ్వరూపాన్ని ప్రదర్శించినవాడే బోయవాని చేతిలో అసువులు బాసాడు-

ఆమె మాటలకు అడ్డు తగిలాను

దర్మర్ధ కామ మోక్షాలలో ప్రసక్తి లేదు మితిమిరిన కామం శృంగారమే కాదు బగవంతుని ప్రియునిగా బావించి అమలిన శృంగారం పేరిట కామక్రిడలను వర్ణించే కావ్యాలన్ని మానవ బలహీనతకు తార్కాణాలని నేననుకొంటాను గుళ్లూ గోపురాలూ మొదలైన వాటిమిద తిర్చిదిద్దుకొన్న కామపరమైన శిల్పాలన్ని లైంగిక పరమైన బలహీనతలే అని నా నమ్మకం


ఆమె నవ్వింది మల్లెపూలు గుబాళించాయి మత్తుగా మగతగా నా కళ్లకు బైర్లు కమ్మాయి అనిర్వచనియమైన అనుబవంలో మునక లేయసాగాను

కామదృష్టితో చూచే వారికి అన్ని అలాగే కనిపిస్తాయి కాముకత బావుకత కాకూడదు అనుబవించాలన్న తపన వేరు అనుబవించ వలసిన బాద్యత వేరు ఇందులో -తపనలో కాని బాద్యతలో కాని కామం లేదని అనలేము తపన బలహీనత కావచ్చు బాద్యత మాత్రం గురుతరమైనది అమలిన శృంగారం అనే పదమే నాదృష్టిలో చిన్నది అమలిన అనడంలోనే మనిషి బలహీనత బయట పడుతోంది గురుతరమైన బాద్యతతో - ఈ సమాజ శ్రేయస్సును ఆశిస్తున్నంత వరకు - మానవ కల్యాణాన్ని అబిలషిస్తున్నంత వరకు-బాగా పరిశిలిస్తే ఏది కామమో ఏది కామం కాదో అర్ధమవుతుంది దర్మంలో కాని అర్ధంలో కాని కామంలో కాని మోక్షంలో కాని సంయమన ముండాలి శృంగారం పిటన్నింటిలోనూ ఉంది లేదని అనడం తెలియని తనమని నేనను కొంటాను ఇప్పుడు కామానికి శృంగారంనికి బేదం అర్ధమయిందను కొంటాను -

ఆమె మాటలు ఆపి నావైపు చూచింది

నేను మంత్ర ముగ్ధునిలా ఆమెనే చూస్తున్నాను!

ఆమె నాకు బాగాదగ్గరగా వచ్చి రెండు చేతులూ నా భుజాలపైన వేసి చటుక్కున నా పెదవులపై గట్టిగా ముద్దు పెట్టుకొంది ఆ అనుబవం పాతదే



# ప్రణయ పిపాస

అయినా ఎదో విద్యుత్తు నా నర నరంలోకి ప్ర వహించింది అమెను గట్టిగా అదిమి ఎట్టుకొన్నాను వదలించు కోవడానికి అమెకు కొన్ని క్షణాలు పట్టి ఉంటుంది

నేనిచ్చిన ముద్దు మికెలా అనిపించింది – అందామె

ఎమిటి మనిషి? ఏమిటి ప్రవర్తన? ఎందుకిలా మాట్లాడుతోంది? – అనుకొన్నాను

మి బాబు నాన్నా అంటూ పెదవుల మీద ముద్దు పెట్టు కొన్నప్పటి అనుభూతి కలిగిందా? బాబూ ! అంటూ మి అమ్మ మిమ్మల్ని ముద్దు పెట్టుకొన్నప్పటి రసగితి పలికిందా? ప్రభూ !అంటూ దేవుని పాదాల మీద ముద్దు పెట్టుకొన్నప్పటి రసార్ద్రత కలిగిందా? దైవ సమానంగా మిమ్ము బావించిన మి బార్య ఎంతో ప్రేమతో మిమ్మల్ని పెనవేసుకొని ముద్దిచ్చినప్పుడు కలిగే సంస్పందన ఒలికిందా? చెప్పండి ఇందులో ఏ ఒక్కటి కలిగి ఉన్నా అది శృంగారమే! దానికి బిన్నమైన ప్రతిస్పందనైతే అది కామమే! అర్థమయిందను కొంటాను –

అరటిపండు ఒలిచి చెతిలో పెట్టినా అందుకొనే స్థాయిలో నేను లేను బౌమిక బౌతిక దైహిక వివశతలో కొట్టుకొని పోతున్న నాకు అమె చెప్పేదేమి తల కెక్కడంలేదు ఆమె దేహ సౌందర్యం ఎచ్చెక్కిస్తోంది ఆమె అత్మ సౌందర్యాన్ని చూడగలిగే స్థితిలో నేను లేను

తదేకంగా అమెనే చూస్తున్న నన్ను అదోలా చూచింది

అలోచించండి హృదయాంతర్య సిమలను మథించండి ప్రణయ సముద్ర కెరటాలలో ఓలలాడండి. బవబందాల కతీతమైన శృంగారరసాను బూతిని సాక్షాత్కరింప జేయండి –

అమె వెళ్ళి పోయింది

ఇసుకలో అమె అడుగుజాడలను చూస్తూ ఉండిపోయాను

రాత్రి నిద్ర రావడం లేదు మనస్సు ప్రశాంతంగా ఉండటంలేదు అర్థంకాని అనూహ్యమైన అలజడి ప్రారంభమైంది ఏదో తృష్ణ! మృగతృష్ణ!!

చక్రాల్లా తిరిగే అమె కళ్ళు కెంపుల్లా మెరిసే అమె చెక్కిళ్ళు గిరి శిఖరాల్లా కన్పించే అ వక్షోజాలు కాల నాగుల్లా కదలాడే శిరోజాలు

అవే కన్పిస్తున్నాయి కళ్ళెదుట కదలాడుతున్నాయి

ఆమె ఒంపుసొంపులు కడు యింపుగా రెచ్చగొడుతున్నాయి అమె అందచందాలు బాహుబంధాలలోకి రమ్మని అరడి చేస్తున్నాయి

లేచి కూర్చున్నాను కళ్ళు నలుపుకొన్నాను

వాసు నిశ్చింతగా నిద్ర పోతోంది తల నిమిరాను నొసటిపై ముద్దు పెట్టుకొన్నాను లేచి వరండాలోకి వచ్చాను పచార్లు చేయసాగాను

అమె కావాలి! కావాలి!! కావాలి!!! అంతరంగం హోరు పెడుతోంది



అమె సుఖం! అమర సుఖం!! అత్యంత మదుర సుఖం!!! ఉసిగొలుపుతోంది అంతరాత్మ

ఇక తమాయించుకోలేక పోయాను అమె గది వైపుకు వెళ్లాను కిటికీలోంచి చూచాను అమె డయిరీలో ఏదో రాస్తోంది తనలో తనే చదువుకుంది బల్లమీద డయిరిని పెన్నుని ఉంచి పడుకొంది బెడ్ ల్యాంప్ వెలుతురులోనే అమె రాసుకొంటోందంటే ఏమై వుంటుందో నేను అలోచించసాగాను

అమె పడుకొంది టేబిల్ ఫ్యాన్ గాలికి అమె పయ్యెద పూర్తిగా తొలగిపోయింది జవనాశ్వాలు ఎగిరెగిరిపడుతున్నాయి అంతవరకు అదుపులో ఉన్న నా ఆవేశం కట్టలు త్రెంచుకుంది తలుపు తోశాను గడియ వెయ్యలేదు కాబట్టి తలుపు తెరచుకొంది గదిలోకి వెళ్లి తలుపుకు గొళ్ళెం పెట్టాను అమెకు దగ్గరగా వెళ్లాను

మంచి చెడూ అలోచించే నా మనస్సప్పుడు మైకంలో ఉంది నీతి నియతీ గురించి రాసే నాలోని వ్యక్తి అప్పుడు నిద్రపోతున్నాడు వావి వరుసో సమాజం ఏవీ గుర్తుకు రావడంలేదు ప్రపంచంలో ఎక్కడా లభ్యంకాని అపురూపమైన వాసు


గృహిణుల
ఆదరాభిమానాలు అందుకొన్న
శాంత టిల్టింగ్ వెట్ గ్రైండర్


santha


దృఢమైన మోటారుతో పని చేస్తుంది
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిముషాలలో పిండి
తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులతో 1 లీటరు,
1½ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును
SUVARNA/PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
SANTHA INDUSTRIALS
2-146/3 OPP. DURGAMAHAL
PATAMATA VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT



చిన్న
నవలలు
రాసే వారికి
మనవి!

భారతిలో వేసేందుకు చిన్న నవలలు పంపవలిసిందిగా రచయిత్రులనీ రచయితలనీ కోరుతున్నాము!


ఒక్కొక నవలా సుమారు 50 అర రావు కాగితాలు ఉండవచ్చు!

ఒక అర రావు పేజి ఇంచు మించు 20 × 30 సెంటీ మీటరులు ఉంటుంది!

సంపాదకుడు

భారతి
అంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగరం
విజయవాడ - 520 003

## ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 250/- పొందిన ఫోటో



మధుపము

ఫోటో శ్రీపి రఘోత్తమ

సాంకేతిక వివరాలు

కెమెరా : యాషికా 635 (క్లోస్ అప్) ఫిలిం : ఇందు 120 400 ఎ ఎస్ ఓ అపెర్చర్ : 16 స్పీడ్ 300

సాంగత్యంలోని మదురిమ అప్పుడు స్ఫురణకు రాలేదు మనిషి రూపంలో మృగం రాక్షస వాంచతో చెలరేగుతోంది నిలువెల్లా నిండుకొన్న కామం బుసలు కొడుతోంది

ఆమె కళ్ళు తెరచింది నన్ను చూచి మీరా' అంది లేచి కూర్చొంటూ నా వాలకం చూచి కనుబొమలు చిట్లించింది

ఒక్క నిమిషం ఆ డయిరీలో చివరి పేజీ చదవండి ఆ తరువాత మీ ఇష్టం నేనల్లరి చేయను చేస్తే నాకొచ్చే నష్టంకన్నా మీకే ఎక్కువ నష్టం మిమ్మల్ని మనసారా నమ్ముతున్న మీ శ్రీమతి మీరంటే అసహ్యంచుకొంటుంది అంతకంటె వేరె నరకం మీ కక్కరలేదు నేను రచ్చకెడితే ఒక కవిగా మీరు తెచ్చుకొన్న పేరూ ప్రతిష్టా గంగపాలవుతాయి అంతకుమించి మీ అంతరాత్మ అనుక్షణం మిమ్మల్ని చిత్రహింస పెడుతుంది

ఆమె మాటలు నాలో సంస్కారాన్ని తట్టి లేపాయి నాలోని మృగాన్ని రంపు పెడుతున్నా అదుపులో పెట్టగలిగాను

## ప్రణయ పిపాస

ఆమె డయిరీ ఇచ్చింది

అక్షరాల వెంబడి నా కళ్ళు పరిగెత్తసాగాయి

రాజీవ్! మనసా వాచా కర్మణస్యా నీవూ నేనూ ఒకటేననీ నమ్ముకొని ప్రాణానికి ప్రాణం అనుకొన్నాం కాని నన్ను ఒంటరిదాన్ని చేసి నీవెళ్ళిపోయావ్! తాళిబొట్టు కట్టలేదు కాని నా సర్వస్వం నీవే! నీకు ప్రణయ కావ్యాలంటే ఎంతిష్టమో నాకు తెలుసు నా ఆత్మ శాంతించాలంటే మృదు మధుర మనోహర శృంగార రస కావ్యామృతంతో నా సమాదిని అభిషేకించు చాలు అందులో తడిసి అమరజీవినై నీ ఒడిలోకి వస్తాను అనేవాడివి గుర్తుందా' అందుకోసం పదాలను వెన్న ముద్దలుగా మలిచే మహాకవి రవిబాబును ఆశ్రయించాను అయితే అతనిలోని మామూలు మనిషి నా శరీరాన్ని కోరుతోంది లోపలి కవిని మేలుకొలపాలని నేను మాత్ర బావనతో ఆయనకు దగ్గరవుతున్నాను నాశ్రమ ఫలించి ప్రణయకావ్యం సిద్ధిస్తే రాజీవ్! నీవు నా దగ్గరికొస్తావు కదా! నీ కళ్యాణి

నా కళ్ళు వర్షించాయి

కన్నీళ్లలో కరిగిన నాలోని కవి తాండవం చేయసాగాడు

ఆమె దగ్గరికెళ్లాను లాలనగా దగ్గరకు తీసుకొన్నాను కన్నీళ్ళు తుడిచాను పాపటపై ముద్దుపెట్టుకున్నాను ఆమె బరువుగా ఊపిరి పీల్చుకొంటోంది

మహోన్నతమైన మీ సంస్కారాన్ని అర్థం చేసుకోలేక పోయింది నాలోని కవి కాదు నేనే క్షమించండి

తలుపు తెరచుకొని బయటకెళ్ళిపోయాను

నీలి నీడలు లీలగా ప్రణయ పిపాసలోని మాధుర్యాన్ని కవి గుండెల్లో నింపుతుంటే హృదయం ఉప్పొంగి పోతోంది వినూతనావేశం ఉరవడించి రవళిస్తోంది నృత్యిస్తోంది! బావాలు అక్షరాలై తరలి తరలి వస్తున్నాయి! □